

పిపిపి విధానాన్ని ఉపసంహరించుకోవాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప: పులివెందుల మెడికల్ కాలేజీని ప్రయివేటుపరం చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ధ్రువకుమార్‌రెడ్డి అన్నారు. శనివారం స్పెషల్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలకు సంబంధించి మంత్రివర్గం తీసుకున్న పిపిపి నిర్ణయం పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేయడమేనన్నారు. పేదల అభివృద్ధిని కాంక్షిస్తున్నా పి4 పథకం ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నానని పలుకుతున్న ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యాన్ని ప్రయివేటు చేతుల్లో పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జనసేన భవనాలను పరిశీలించకుండా మీడియా సమావేశంలో భవనాలే లేవు నిర్మించిందా ఎలా అని మాట్లాడడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు హరిప్రసాద్, కమల్ బాషా, జవహర్, రంతు పాల్గొన్నారు.

ఎఐఎడబ్ల్యూయు కౌన్సిల్ సమావేశాలకు సన్నాహాలు

- ర్యాలీ, సభల నిర్వహణ ఏర్పాట్లు ముమ్మరం
- జెండాలు, తోరణాల ఏర్పాట్లలో కేడర్ నిమగ్నం
- కడపకు చేరుకున్న ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల ప్రతినిధులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఆలిండియా వ్యవసాయ కార్మిక సంఘం కౌన్సిల్ సమావేశాలకు కడప నగరం వేదికైంది. సమావేశాల నిర్వహణ కోసం కసరత్తు ఊపందుకుంది. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వం ఈ నెల 8, 9, 10వ తేదీల్లో కడప నగరంలో జాతీయ కౌన్సిల్ సమావేశాల నిర్వహణ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. తొలిరోజు నిర్వహించనున్న ర్యాలీకి వ్యవసాయ కార్మికుల సమీకరణ, సభ జయప్రదానికి వేదిక ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమైంది. కడప నగరంలోని కీలక కూడళ్లలో జెండాలు, ఎర్రజెండాల తోరణాల ఏర్పాట్లలో వ్యవసాయ కార్మిక సంఘం కేడర్ నిమగ్నమైంది. జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో తోరణాలు ఏర్పాటు చేయాలి, జెండాలు ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై దృష్టి సారించింది. దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే సుమారు 200 మంది ఆలిండియా, రాష్ట్ర ప్రతినిధులు, రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వచ్చే యూనియన్ నాయకులకు బస ఏర్పాట్లు, భోజన సదుపాయాల తదితర అంశాలపై దృష్టి సారించింది. దేశంలోని వ్యవసాయ ప్రాంతాలుగా పేరు గాంచిన ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి శనివారం సాయంత్రానికి కడపకు చేరుకున్న ఎనిమిది మంది నాయకులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ బృందం కడప రైల్వేస్టేషన్‌కు చేరుకుని స్వాగతం పలికింది. అనంతరం వీరికి కడపలో బస, ఇతర సదుపాయాల కల్పనపై దృష్టి సారించింది.



ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్న నాయకులు



జెండాలు, తోరణాల ఏర్పాటులో నిమగ్నమైన కార్యకర్తలు

దిగుమతి సుంకం పెంపు దుర్మార్గం

- నిరసనలో వామపక్ష పార్టీల నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

అమెరికాలో దిగుమతి సుంకం పెంపు ప్రభావం భారతదేశ వ్యవసాయ అనుబంధ ఆక్వా, హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ రంగాలపై చూపుతుందని, నియంతృత్వ సామ్రాజ్యవాదానికి, పరాకాష్టకు అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా, అమెరికాను దౌత్యపరంగా ఒంటరి చేసేందుకు ఎన్‌డిఎ ప్రభుత్వం చొరవ చూపాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ కూడలిలో వామపక్ష పార్టీల ఆందోళన చేశాయి. ఈ సందర్భంగా జి.చంద్రశేఖర్, గాలి చంద్ర, ఓబయ్య, డబ్ల్యూ రాము మాట్లాడుతూ భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50 శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు. ఆక్వా, టెక్స్‌టైల్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయని చెప్పారు. దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40 శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుంచి అవుతున్నాయని పేర్కొన్నారు. ఏటా సుమారు రూ.2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి మన రాష్ట్రం నుంచి రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గార్మెంట్స్, టెక్స్‌టైల్ రంగాల్లో అనకాపల్లి, శ్రీసత్యసాయి, గుంటూరు, పల్నాడు వంటి జిల్లాల్లోని పరిశ్రమలు, స్పిన్నింగ్ మిల్లుల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి ఎసరు వస్తోందని తెలిపారు. ఉత్పత్తులను మహిళా శ్రామికులు కావడం గమనార్హమని పేర్కొన్నారు. మన ఎగుమతులపై సుంకం పెంచి మరోవైపు అమెరికా నుంచి వ్యవసాయ ఉత్పత్తుల్ని పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని, రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపాలని షరతులు పెడుతున్నదని విమర్శించారు. అమెరికా వీసాలకు నిబంధనలు కఠినతరం చేయడం, కాలపరిమితిని తగ్గించడం, జరిమానాలు విధించడం వంటి కారణాలతో ఎన్నో ఆశలతో ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థుల కలలు పేకమేడల్లా కూలిపోతున్నాయని చెప్పారు. ఇప్పటికే అమెరికా వెళ్లినవారి పరిస్థితి కూడా అగమ్యగోచరంగా ఉందని తెలిపారు. ఇన్ని విధాలుగా ట్రంప్ సర్కారు భారత ప్రయోజనాల్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ సర్కారు కిమ్మనకపోవడం గర్హనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు టిడిపి కూటమి కూడా ఏమాత్రం ప్రయత్నించకపోవడం సరికాదని చెప్పారు. ట్రంప్‌తో సహా అమెరికా పెత్తందార్లు మనదేశాన్ని అవమానపరుస్తూ ప్రకటనలు చేస్తున్నా మోడీ ప్రభుత్వం కిమ్మనడం లేదని తెలిపారు. మన దేశ ప్రయోజనాలు కాపాడేందుకు, సార్వభౌమత్వ పరిరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, నారాయణ, సుబ్రహ్మణ్యం, కేసిబాదుల్లా, మద్దిలేటి, శంకర్ నాయక్, వెంకట్ రాముడు, అన్వేష్, దస్తగిరి రెడ్డి, మునయ్య, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, ప్రభాకర్, జయరామయ్య పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేస్తున్న వామపక్షాల నాయకులు

పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి : ఎఒ

ప్రజాశక్తి - కడప

ఎపి ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీసెస్ సంబంధించి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ స్క్రీనింగ్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టరేట్ పరిపాలనాధికారి కె.విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం నిర్వహించే పరీక్షలపై ఎపిపిఎస్‌సి పరీక్షల జిల్లా ప్రత్యేక అధికారులు, పర్యవేక్షకులు ఎం.అమ్మాజీ, ఎ.ఎం.మాధవిలత, సిహెచ్ దీప్తి, సెక్షన్ ఆఫీసర్స్‌తో కలిసి పరీక్షల విధులు కేటాయించిన లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 17 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. పరీక్షను పటిష్టంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటల నుండి 9.45 గంటల వరకు, 1.30 గంటల నుండి 2.45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరువైజర్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేస్తుందన్నారు. అభ్యర్థులు, వారి వెంట వచ్చే వారికి ఎలాంటి కొరత లేకుండా ఆయా పరీక్ష కేంద్రాల యాజమాన్యాలు అన్ని వసతులను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని కడప నగర పరిధిలో 9, చింతకొమ్మదిన్నె మండల పరిధిలో 4, ప్రొద్దుటూరు మండల పరిధిలో 4 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. అభ్యర్థుల సహాయార్థం కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు.



మాట్లాడుతున్న ఎఒ విజయ్ కుమార్

మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోళ్లు : కలెక్టర్

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో ఉల్లి పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. శనివారం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో జరుగుతున్న ఉల్లి కొనుగోలు ప్రక్రియపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, వ్యవసాయ, మార్క్‌ఫెడ్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి ప్రభుత్వం ఉల్లి క్వింటాల్ రూ.1200తో కొనుగోలు చేస్తోందన్నారు. కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉల్లి పంట కొనుగోలుకు రెండు కేంద్రాలను కమలాపురం, మైదుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రైతులు తమ ఉల్లి పంటను ఆరబెట్టి గ్రేడింగ్, శుభ్రం చేసుకొని యార్డుకు తీసికొని వచ్చేలా, కేవలం ఇ-క్రాప్‌లో నమోదు చేసుకున్న రైతులు మాత్రమే తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డుతో పాటు రైతు సేవా కేంద్ర సిబ్బంది ఇచ్చి ఉల్లిపంట నమోదు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు మార్కెట్ యార్డుకు వచ్చే సమయంలో తప్పనిసరిగా తీసికొని వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలో ఉల్లి పంట పండించిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఉల్లి రైతులకు సమాచార నిమిత్తం కంట్రోల్ రూమ్-7095621491 ఎం.పరిమళ జ్యోతి, ఎపి మార్క్‌ఫెడ్ జిల్లా అధికారిని సంప్రదించవచ్చునని తెలిపారు.

అవకతవకలకు పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-కడప అర్బన్ : ఆర్‌సిఎం డయాసిస్ ఎయిడెడ్ ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో జిల్లా వ్యాప్తంగా అవకతవకలకు పాల్పడిన ఆర్‌సిఎం యాజమాన్యంపై, వాటికి సహకరించే విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మూడియం చిన్ని, వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్‌సిఎం డయాసిస్ ఎయిడెడ్ స్కూల్లో పోస్టుల భర్తీలో అనేక అవకతవకలు ఉన్నాయని, ఉద్యోగం ఒకచోట సంపాదించి మరోచోట ఉద్యోగం చేస్తున్నారని, ఇది విద్యాశాఖ అధికారుల సహకారంతోనే కొనసాగుతుందని విమర్శించారు. విద్యార్థులు లేరని మూతపడినటువంటి స్కూళ్లలో మళ్లీ అదే స్కూల్లో పేరుతో ఉద్యోగం సంపాదించి వేరేచోట ఉద్యోగం చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. ఇంత స్థాయిలో అవకతవకలు జరిగిన అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యాశాఖలో కొంతమందికి ముడుపులు అందాయని పేర్కొన్నారు. కాబట్టే వీరి పోస్టుల భర్తీలో సహకారం అందించారన్నారు. ఆర్‌సిఎం యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నగర కార్యదర్శి విజయ్, జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్ పాల్గొన్నారు.

అందుబాటులో రైతులకు సరిపడా యూరియా

ప్రజాశక్తి-కడప అర్బన్

జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ డిఎఒ చంద్ర నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 69,653 మెట్రిక్ టన్నులు అవసరం కాగా ఇప్పటివరకు 23,885.07 మెట్రిక్ టన్నులు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. 23,374.6 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బఫర్‌లో ఉన్న 450 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. 370 మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాలకు సరఫరా చేశామని తెలిపారు.

జిల్లాను మొదటి స్థానంలోకి తీసుకురావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కడప అర్బన్/చింతకొమ్మదిన్నె

ఏడేళ్లలో జరిగిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని మరో ఏడాదిలో వైఎస్ఆర్ కడప జిల్లాను జాతీయ స్థాయిలో మొదటి స్థానంలోకి తీసుకురావాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. ఆకాంక్ష జిల్లా, ఆకాంక్ష బ్లాకుల్లో ఆరు విభాగాల్లో లక్ష్యాలను సాధించిన నేపథ్యంలో సంబంధిత భాగస్వామ్య శాఖల అధికారులు, ఫ్రంట్ లైన్ అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ శనివారం కడప మాధవి కన్వెన్షన్ హాలులో సంపూర్ణత అభియాన్ సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప ఆకాంక్ష జిల్లాలో ఎంపికైన చింతకొమ్మదిన్నె, జమ్మలమడుగు ఆకాంక్ష బ్లాక్‌లలో నీతీ ఆయోగ్ గుర్తించిన 6 అంశాల్లో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని సంభందిత శాఖలైన వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యసాయ, పట్టణాభివృద్ధి మొదలైన శాఖల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రభుత్వం గుర్తించిన ఆరు ముఖ్యమైన ఇండికేటర్స్ సంబంధించి సంతృప్తికర స్థాయిని పొందడమే సంపూర్ణత అభియాన్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఫిబ్రవరి 2024 నాటికి ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో వైద్య ఆరోగ్య రంగంలో ప్రెగ్నన్ట్ ఉమెన్ సమస్యలను, ఐసిడిఎస్ లో బాలింత తల్లుల పోషకాహార సమస్యలు, విద్య శాఖలో ఎడ్యుకేషన్‌లో మౌలిక సదుపాయలు, వ్యవసాయంలో సాయిల్ హెల్త్ కార్డులు పంపిణి, గ్రామీణాభివృద్ధి రంగాలలో ఎస్‌హెచ్‌జిఎస్ గ్రూపులకు బ్యాంకు రుణాలు అందజేయడం వంటి ఆరు అంశాల్లో జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకుని వచ్చే సంపూర్ణత అభియాన్ అభివృద్ధి లక్ష్యాన్ని 100 శాతం సంతృప్తికర స్థాయిలో సాధించడంతో నీతి ఆయోగ్ మన జిల్లాకు మొదటి ర్యాంకును ప్రకటించిందని పేర్కొన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో రాబోవు ఆరు నెలల్లో మనం సాధించవలసిన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పి4 పథకంలో భాగంగా స్టార్ట్ అప్ కడప ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ నిర్మాణం కోసం పునాది వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 85 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయని, జిల్లా అధికవృద్ధిలో ఉద్యాన పంటలు కీలక పాత్ర పోషిస్తోందనడంలో అతిశయోక్తి లేదన్నారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి మాట్లాడుతూ ఆకాంక్ష జిల్లాల, బ్లాకుల అభివృద్ధి లక్ష్యసాధనలోనే కాకుండా వైఎస్ఆర్ కడప జిల్లా మరో సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశ స్థాయిలో కూడా ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనేక రకాలైన సహజ వనరులు అందుబాటులో ఉన్నాయని, స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ కలెక్టర్ సరికొత్త ఆలోచనలతో జిల్లాను గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకువెళుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి హజరతయ్య, డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు, ఐసిడిఎస్ పీడీ రమాదేవి, డిఇఒ షంషుద్దీన్, డిఎఒ చంద్రా నాయక్, డిఆర్‌డిఎ పీడీ రాజ్యలక్ష్మి, ఎల్‌డిఎం జనార్దనం, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్



సమావేశంలో మాట్లాడుతున్న విసి శ్రీనివాసరావు

ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో వైవీయూకు ఉన్నత స్థానం : విసి

ప్రజాశక్తి-కడప అర్బన్

బోధన పరిశోధన సేవ అనే దృక్పథంతో ఏర్పాటైన యోగి వేమన విశ్వవిద్యాలయం అనతి కాలంలోనే అత్యున్నత ప్రమాణాలతో పరిశోధనలతో ప్రముఖ విశ్వవిద్యాలయంగా కీర్తిని అందుకుందని విసి ఆచార్య అల్లం శ్రీనివాసరావు వెల్లడించారు. శనివారం విసి ఛాంబర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశోధన అభివృద్ధి, ప్లేస్మెంట్, ఔట్ రీచ్ అండ్ ఇన్ క్లూసివిటీ, పీర్ పర్సెప్షన్ అంశాలను ప్రామాణికంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ర్యాంకులను విడుదల చేసిందన్నారు. దేశంలో స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీస్ 500 పైన ఉండగా అందులో వైవీయూ 51 నుంచి వందలోపు ర్యాంకు దక్కించుకోవడం విశ్వవిద్యాలయ సమష్టి కృషికి నిదర్శనమని తెలిపారు. 2006లో ఏర్పాటైన వైవీయూ పాత విశ్వవిద్యాలయాలైన అనంతపురం జెఎన్‌టియు, ఎస్‌కెయు, పద్మావతి విశ్వవిద్యాలయం వంటి వాటి సరసన నిలవడం అభివృద్ధికి నిదర్శనమన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో సెవెన్ స్పోక్ యూనివర్సిటీస్ ఎంపిక చేయగా వాటిలో రెండవది వైవీయూ కావడం గర్వకారణమన్నారు. పరిశోధనకు రూ.10 కోట్ల నిధులు రానున్నాయన్నారు. ప్రధానమంత్రి ఉచ్చరత్ శిక్ష అభియాన్ కింద రూ.20 కోట్ల నిధులు వచ్చాయని తెలినపారు. తాజాగా స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు పొందిన ప్రొఫెసర్ కెఎస్‌వి కృష్ణారావు, ప్రొఫెసర్ రియాజున్నీసాను విసి అభినందించారు. విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య పి.పద్మ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యాలు ప్లేస్మెంట్ పైన ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఇంటర్నల్ క్వాలిటీ అసూరెన్స్ సెల్ (ఐక్యూ ఏసీ) సంచాలకులు డాక్టర్ ఎల్.సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ జాతీయస్థాయిలో 7692 సంస్థలు పోటీ పడగా అందులో వైవియూ రెండేళ్లుగా తన ర్యాంకును సుస్థిరం చేసుకోవడం జరిగిందన్నారు. పీఎం ఉషా సమన్వయకర్త డాక్టర్ టి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రీయ ఉచ్చరత శిక్షా అభియాన్ మొదటి విడతలో ఎంపికైన 78 విద్య సంస్థల్లో కొత్తదైన వైవియూ ఒకటి కావడం గొప్ప విషయమన్నారు. విశ్వవిద్యాలయానికి ఎన్‌ఐఆర్‌ఎఫ్ ఉత్తమ ర్యాంక్ రావడం పట్ల విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ శ్రీనివాస్, ప్రొద్దుటూరు వైవీయూ డాక్టర్ వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయరామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అకాడ మిక్క న్సల్టెంట్‌ల 110 జిఒ అమలు విషయమై ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అభిప్రాయం మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఐక్యుఎసి అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ సుభోస్ చంద్ర, సభ్యులు డాక్టర్ దాక్షాయని, డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ప్రజా సంబంధాల విభాగం సంచా లకులు డాక్టర్ పి.సరిత, డాక్టర్ కె.శ్రీనివాసరావు, డాక్టర్ టి.సురేష్‌బాబు పాల్గొన్నారు.

రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జికి భూమిపూజ

ప్రజాశక్తి-వల్లూరు : మండలం కొప్పర్తికి వెళ్లే రహదారిలోని అంబవరం రైల్వే గేట్ వద్ద రూ.50 కోట్ల వ్యయంతో రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులకు కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్యరెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర్సింహారెడ్డి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థమే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని రైల్వే వంతెన నిర్మాణ పనులు 6 నుంచి 9 నెలల కాలంలో పూర్తి అయ్యే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. రైల్వే గేట్ వద్ద చాలా వరకు వాహనాలు రైలు వెళ్లే వరకు వేచి ఉండడం ద్వారా ఇబ్బందుల్లో గురవుతున్న ప్రజల్లో దృష్ట్యా ఉంచుకొని. ఈ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం రాష్ట్రం సకాలంలో స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, టిడిపి మండల అధ్యక్షుడు సొసైటీ బ్యాంక్ చైర్మన్ లేబాక నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల అక్రమ అరెస్టు అన్యాయం : సిపిఎం

ప్రజాశక్తి-కడప అర్బన్ : రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు శనివారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడ ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించి రాష్ట్ర విద్యాశాఖామంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు శాంతియుతంగా ర్యాలీగా వెళుతున్న విద్యార్థులను పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసి, విద్యార్థినులపట్ల అమానుషంగా వ్యవహరించి, పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని సిపిఎం నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆ పార్టీ నగర కార్యదర్శి రామమోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి పద్ధతులకు స్వస్తి పలికి విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని పేర్కొన్నారు.

వృద్ధులకు వరం తుంటి కీలు మార్పిడి

- డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్ : హిప్ రిప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స జీవితాన్ని మారుస్తుందని చెన్నై అపోలో ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ రోబోటిక్ మోకాలి రిప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం అవ్వారు ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాదిలో ఆధునిక శస్త్రచికిత్స ఫలితాలను తీర్చిదిద్దామని తెలిపారు. శస్త్ర చికిత్స నిపుణులు తొడ భాగం ముందు వైపు ఉన్న సహజ కండరాల మధ్య ఖాళీలను ఉపయోగించుకొని హిప్ జాయింట్ చేస్తారని చెప్పారు. ఇది సంప్రదాయక విధానంతో పోలిస్తే ముఖ్యమైన కండరాలను కాపాడుతుందని తెలిపారు. ఫలితంగా శారీరక కణజాలానికి తక్కువ గాయం వాటిని తక్కువ నొప్పి, వేగవంతంగా కోలుకోవచ్చని పేర్కొన్నారు. కండరాలు కత్తిరించకుండా ఉండడం వలన రోగులు 24 గంటల్లోనే నడుస్తారని చెప్పారు. సమావేశంలో డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శ్రీనివాసులు, కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జిల్లా జడ్జి

ప్రజాశక్తి - కడప

చట్టాల అమలులో వచ్చే సమస్యలు సవాళ్లపై అధికారులు అందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని అన్నారు. బాలల న్యాయం, పిల్లల రక్షణ చట్టాల అమలులో సమస్యలు, సవాళ్ళ అనే అంశాలపై జిల్లా అధికారులతో శనివారం కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జెజెబి చటం 2015, పోక్సో చట్టం 2012, పిసిఎంఎ 2006, బాల కార్మిక చట్టం1986, పిసి, పిఎన్‌డిటి చట్టం1994, ఆర్‌టిఇ 2009, హెచ్ఎఎంఎ చట్టం 1956, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వికాస చట్టం 1977, ఎంటిపి చట్టం 2021, అంగీకారాలు ఉన్న వ్యక్తుల హక్కుల చట్టం 2016 మొదలగు చట్టాల అమలులో సమస్యలు, సవాళ్ల మొదలగు అంశాలను వివరించారు. బాల్య వివాహాలు, గర్భదారణ, పిల్లల ఆరోగ్యం, విద్య, పునరావాసం, ప్రభుత్వ పథకాలు, దూరప్రాంతాల పిల్లల సదులయాలు మొదలగంశాలపై చర్చించారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్‌లైన్ నెంబర్ 14456 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్, ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ కె.భార్గవి, కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

9న రైతుల నిరసనకు తరలిరండి : వైసిపి

ప్రజాశక్తి - కడప

రైతుల పక్షాన వైసిపి ఉందని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరుకు సపోర్టుగా నిలుస్తామని, రైతన్నకు బాసటగా ముందుండి పోరాడుతుందని మాజీ డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, రైతు విభాగం నగర అధ్యక్షులు రూక అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం మాజీ డిప్యూటీ సిఎం కార్యాలయంలో జిల్లా, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజాద్‌బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూపుతోందన్నారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఒక్క వ్యవసాయ పథకం కూడా అమలు కాలేదని ఆరోపించారు. ఈ నెల 9వ తేదీన రైతులు నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




అన్నదాత పోరు పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నిరాశే!

ప్రజా'దృష్టి'

జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు తీవ్ర నిరాశను కలిగించాయి. ఈ నెల ఒకటిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజంపేటలో పర్యటించిన సంగతి తెలిసిందే. 30 ఏళ్ల కిందట ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా రాజంపేటలో పర్యటించినట్లు గొప్పగా ప్రకటించారు. ఇటువంటి చారిత్రక సందర్భంగా రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి రోడ్‌మ్యాప్ లాంటి ప్రకటన చేస్తారని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి జగన్మోహన్‌రాజు రాజంపేట పట్టణాభివృద్ధికి సంబంధించి జాతీయ రహదారులను కలుపుతూ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేయాలని, మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని ప్రతిపాదన చేయడం వరకు బాగానే ఉంది. మెడికల్ కళాశాల వరకు హామీని పరిమితం చేసి వెళ్లిపోవడం విస్మయాన్ని కలిగించింది. తన జీవితంలో అరుదైన ఘట్టానికి తొలి వేదికగా మారిన రాజంపేటను నిరుత్సాహపరచడం, మోసం చేసిన వైసిపి ఓటేసి జిల్లాను ఇవ్వమంటారా అని ప్రశ్నించడం హతాశులను చేసింది. ఇంతటి సీనియర్ నాయకులు ఇటువంటి చౌకబారు రాజకీయ వ్యాఖ్యలు చేయడం ఏమిటనే విమర్శలకు ఆస్కారాన్ని కలిగించడం దారుణం. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గం చూపుతారని ఆశించిన వారికి నిరాశను కలిగించారని చెప్పవచ్చు. జిల్లాలో చీనీ, ఉల్లి ధరలు అమాంతం పడిపోయాయని, వ్యాపారుల ఇష్టారాజ్యం సాగడమే కారణమనే విమర్శలు ఉన్నాయి. ఇటువంటి అంశాన్ని ప్రస్తావించిన వైసిపి జడ్‌పిటిసిల ప్రశ్నలకు, అధికార పార్టీ ఎమ్మెల్సీ నుంచి ఎదురుదాడి జరగడం విస్మయాన్ని కలిగించింది. ఉద్యాన పంటల ధరల పతనాన్ని నివారించలేకపోతే మిన్నకుండి పోవాలి గానీ, ఎదురుదాడి చేయడం ఏమిటని రైతాంగం ప్రశ్నిస్తోంది. జిల్లా రెవెన్యూ యంత్రాంగం చేసిన తప్పిదాలకు అర్హులకు అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలు అందడం లేదనే వాదన వినిపిస్తోంది. సర్వే దశలో జరిగిన తప్పి దాలే కారణమని కలెక్టర్ చెప్పినప్పటికీ, అర్హులకు జరిగిన అన్యాయాన్ని ఎలా సరిదిద్దాలో ఆలోచించకపోవడం ఆందోళన కలిగిం చింది. రెవెన్యూ యంత్రాంగం తప్పిదాల కారణంగా ఎందరో అర్హులకు సంక్షేమ పథకాలు అందని పరిస్థితి నెలకొంది. బాధ్యులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం గానీ, ఇటువంటి సమస్యల పరిష్కారానికి మార్గాన్వేషణ చేయకపోవడం ఏమిటో తెలియని పరిస్థితి నెలకొంది. ఇటీవల కేబినెట్ సమావేశంలో పులివెందుల మెడికల్ కళాశాలను ప్రయివేటు పరం చేస్తూ నిర్ణయం తీసుకోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం నడపలేని వైద్య కళాశాలను ప్రయివేటు సంస్థలు ఎలా నడుపుతాయో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి



అంధకారంలో ఎల్ఎమ్ కాంపౌండ్ వాసులు

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీలోని ఎల్ఎమ్ కాంపౌండ్ వాసులు నాలుగు రోజులుగా వీధి దీపాలు వెలగక అంధకారంలో ఉంటున్నారు. రాత్రివేళల్లో చీకట్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. సమస్యను గుర్తించి మరమ్మతులు చేసేందుకు ఎన్ని రోజులు సమయం పడుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అంధకారంలో మగ్గుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో విష పురుగులు సంచరిస్తుంటాయని ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

ప్రయివేట్ పరం శోచనీయం

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలో ఉన్న పులివెందుల, ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పార్వతీపురం, అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం, పెనుగొండ, పాలకొల్లు ప్రభుత్వ వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆస్పత్రులను ప్రయివేటు పరం చేయాలని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయం, దురదృష్టకరమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటు పరం చేయడం వల్ల ఎంబిబిఎస్ సీట్లను ఆ యాజమాన్యం రూ.కోట్లకు అమ్ముకుంటారని తెలిపారు. ఇది పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేయడమే అవుతుందన్నారు. ప్రతిభకు పాడె కట్టడమే అవుతుందని తులసిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత ఆస్పత్రుల్లో పేదలకు ఉచిత వైద్యం లభించదని పేర్కొన్నారు. రోగులకు కూడా ప్రభుత్వం అన్యాయం చేసినట్లేనని ఆయన విమర్శించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టిఆర్ వైద్య విద్యను ప్రయివేట్ పరం చేయవద్దని గతంలో చెప్పామన్నారు. అందుకు పూర్తి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించడం గర్హనీయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

పేదల సమస్యలపై పోరాడాలి : ఎంపిజె

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల


ముద్దనూరు రోడ్డులోని జామియా మసీదులో ఎంపిజె (మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్) అనే స్వచ్ఛంద సేవా సంస్థకు సంబంధించి ఎర్రగుంట్ల మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇన్‌ఛార్జ్ అయూబ్ ఖాన్, జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉద్దీన్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. ఎంపిజె పట్టణ అధ్యక్షులుగా కమాల్ బాషా, ఉపాధ్యక్షులుగా జుబేర్, కార్యదర్శిగా షరీఫ్, సహాయ కార్యదర్శులుగా చాంద్‌బాషా, మునీర్ అహ్మద్, కోశాధికారిగా బిలాల్ సాహెబ్, పలువురు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిజె ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ మండలంలో పేద ప్రజల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో గుర్రంబంది దస్తగిరి, బాబావలి, రఫీ, మున్నా, షాహిద్, అబ్దుల్, రసూల్, మహబూబ్ పీర్, పెద్ద కమాల్‌బాషా, రియాజ్, ఖాసిం, ఇమామ్ పాల్గొన్నారు.

యువత మేలుకో.. భవిష్యత్తును మలుచుకో

- వ్యసనాలకు దూరంగా ఉండండి.. భవిష్యత్తు మీదే..

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

యువత మేలుకో.. భవిష్యత్తును మలుచుకో అని ప్రభుత్వ వైద్యశాల ఐసిటిసి కౌన్సిలర్ విపర్తి ప్రతాప్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన 'ప్రజాశక్తి'తో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ చదివే యువతీ యువకులు చాలా జాగ్రత్తగా సమాజంలో ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే భవిష్యత్తు మీదేనని ఆయన వారికి పిలుపు నిచ్చారు.



ఐసిటిసి కౌన్సిలర్ విపర్తి ప్రతాప్‌కుమార్

తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో కళాశాలలకు పంపిస్తే జీవితాన్ని మలుచుకోవాల్సిందిపోయి నాశనం చేసుకునే చెడు అలవాట్లకు దగ్గర కాకూడదన్నారు. ఇంటర్, డిగ్రీ చదివే పిల్లలతో ఇంటి వద్ద తల్లిదండ్రులు, కళాశాలలో అధ్యాపకులు హెచ్ఐవి, ఎయిడ్స్ వంటి అంటించుకునే రోగాల గురించి తెలియజేయాలన్నారు. యుక్త వయసు లైంగిక కోరికలకు ఆకర్షితమవుతుందన్నారు. అందుకు ఇది సరైన వయసు కాదని హితవు పలికారు. అసాంఘిక కార్యకలాపాలకు అలవాటు పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇంటికి దూరంగా చదివే పిల్లలపై తల్లిదండ్రులు వారి ప్రవర్తనపై ఆరా తీస్తూండాలని సూచించారు. హాస్టల్స్ నిర్వాహకులు, కళాశాల యాజమాన్యం పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. వీలైతే దగ్గరలోని కౌన్సిలర్ వద్దకు వెళ్లి అంటురోగాలు గురించి అవగాహన కల్పించాలన్నారు. హెచ్ఐవి అనేది అంటించుకునే రోగం.. దానికి దూరంగా ఉండాలన్నారు. ఒక సారి వస్తే పోయేదికాదన్నారు. యువతతో పాటు చెడు ప్రవర్తనతో తిరిగే వ్యక్తులు సంరక్షణ పద్ధతులు పాటించాలని, లేకపోతే కుటుంబ సభ్యులను కోల్పోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి రోగాలకు దూరంగా ఉండి సమాజంలో ఆనందంగా జీవిస్తూ సమాజాభివృద్ధికి దోహదపడాలని ప్రతాప్‌కుమార్ సూచించారు.

చీనీ రైతులు సంఘటితం కాకపోతే ఆత్మహత్యలే

సింహాద్రిపురం : రానున్న రోజులలో చీనీ రైతులు సంఘటితం కాకపోతే ఆత్మహత్యలే శరణ్యమని రాష్ట్ర రైతు సంఘం నాయకుడు వి.అరవిందనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడిచిన ఆరు నెలల కాలంలో చీనీ కాయల ధరలు రైతులకు ఏమాత్రం గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదన్నారు. మార్కెట్లో టన్ను రూ.15 వేలు విక్రయిస్తే రైతు నష్టపోయి ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. ఇలాంటి పరిస్థితులలో చీనీ రైతులు సంఘటితమై టన్నుకు రూ30 వేలకు మాత్రమే విక్రయిస్తామని వ్యాపారులకు చెప్పాలన్నారు. పులివెందుల, అనంతపురం మార్కెట్లలో అధిక మొత్తంలో చీనీ కాయలు మార్కెట్‌కు రావడంతో ధరలు తగ్గుతున్నాయన్నారు. గతంలో వ్యాపారస్తులు తోటలో వద్దకు వచ్చి చీని కాయలను కొనుగోలు చేసేవారు. నేడు మార్కెట్కు రైతే తీసుకుని పోవడంతో ధరలు సైతం తగ్గించి ఇస్తున్నారని ఆయన వాపోయారు. సంఘటితమైతేనే భవిష్యత్ అన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



సిబ్బందికి సూచనలిస్తున్న డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీత

ప్రజాశక్తి - ముద్దనూరు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, అప్రమత్తంగా ఉండాలని జమ్మలమడుగు డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.గీత సిబ్బందికి సూచించారు. మండలంలోని కోడిగాండ్లపల్లి గ్రామంలో శనివారం వైద్యాధికారి కరిష్మా ఆధ్వర్యంలో లార్వా, జ్వరాలపై సర్వే నిర్వహించి, వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని డాక్టర్ వి.గీత పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో లార్వా లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రయిడే పాటించేలా ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా చైతన్యం కల్పించి ప్రోత్సహించాలన్నారు. జ్వరాలపై సర్వే చేసి జ్వరాలు తగ్గే వరకు వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. దోమ కాటుకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రాధాకృష్ణవేణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, వైద్య సిబ్బంది విక్టోరియా, సరోజ, సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ జయాకర్ పాల్గొన్నారు.

గండికోట అభివృద్ధి పనులను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గండికోటలో అభివృద్ధి పనులను శనివారం గ్రామస్తులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రామకృష్ణ సంఘటనాస్థలం వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదన్నారు. గ్రామంలో అనేక రకాల సమస్యలున్నాయని ఆర్‌డిఒ, కలెక్టర్ దృష్టికి గతంలో తీసుకెళ్లామన్నారు. వాటిని పరిష్కరించకుండా గ్రామం వెలుపల అభివృద్ధి పనులు చేపట్టడంతో తమకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. వెంటనే కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే గ్రామసభ ఏర్పాటు చేస్తే తమ సమస్యను తెలియ జేస్తామన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించిన తర్వాతనే గండికోటలో అభివృద్ధి పనులు చేయాలని కోరారు. ఎస్ఐ స్పందిస్తూ సమస్యలు ఏమైనా ఉంటే ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అనంతరం గ్రామస్తులను ఎస్ఐ జమ్మలమడుగు ఆర్‌డిఒ కార్యాలయానికి తరలించారు. ప్రస్తుతానికి గండికోటలో జరిగే సాస్కి అభివృద్ధి పనులను నిలిపేశారు.



రికార్డులను పరిశీలిస్తున్న జడ్‌పి సిఇఒ ఓబులమ్మ

అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రికార్డుల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పరిషత్ సిఇఒ ఓబులమ్మ పేర్కొన్నారు. సింహాద్రిపురం ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఆమె రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరైన నిధులకు సంబంధించి జమా, ఖర్చులను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. నిధుల వినియోగంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్వచ్ఛాంధ్రలో భాగంగా పురవీధుల్లో పర్యటించారు. గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్వామిత్వ, ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ పరిశీలించారు. పులివెందుల డిఎల్‌డిఒ విజయలక్ష్మి, ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి, ఇఒపిఆర్‌డి వెంకట్ రాముడు, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సచివాలయ ఉద్యోగులు

సాధ్యంకాని ఆదేశాలను వ్యతిరేకిస్తున్నాం

జమ్మలమడుగు రూరల్ : కూటమి ప్రభుత్వం సచివాలయ సిబ్బందికి సాధ్యంకాని ఆదేశాలను జారీ చేస్తోందని, దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ విలేజ్ వార్డ్ సెక్రటరీ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ జమ్మలమడుగు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంసి రాజకుళ్లాయిరెడ్డి తెలిపారు. ఆ మేరకు శనివారం జమ్మలమడుగు కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డికి, ఆర్‌డిఒ ఆదిమూలపు సాయిశ్రీకి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచి వాలయ సిబ్బంది ఆత్మగౌరవ సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారని తెలి పారు. గత్యంతరంలేని పరిస్థితిలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష పాతిక వేల మంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు మనోవేదనకు గురవు తున్నా మన్నారు. వాలంటీర్లను కూటమి ప్రభుత్వం నియమించకుండా ప్రతిపనికి మమ్మల్ని ఉపయోగించుకుంటూ తమ ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తు న్నారన్నారు. తమ విధులను బయటి సమస్యల వల్ల సక్రమంగా నిర్వహించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నల్ల బ్యాడ్జీలను ధరించి విధులను నిర్వహించారు.

నేత్రదానంపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - వేంపల్లె

శుకం, గ్లకోమా, మధుమేహం, న్యూరోపతి, హెచ్ఐవి వ్యాధులు ఉన్న వ్యక్తులు మరణించిన తర్వాత వారి నేత్రాలు దానం చేయ రాదని ఆప్తాల్మిక్ అధికారి రెడ్డెన్న సూచించారు. మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా శనివారం ఆరోగ్య సిబ్బందికి నేత్రదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. నేత్రదానం అనేది మంచి ఉద్దేశమని తెలిపారు. నేత్రదానం వల్ల ఇతరులకు కంటిచూపు ఇచ్చిన వారవుతారని చెప్పారు. మరణించిన 6 గంటల్లోపు నేత్రాలను దానం చేయాలని సూచించారు. 96 గంటల లోపు వేరే వ్యక్తులకు అమర్చాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య సిబ్బందికి షార్ట్ క్విజ్ ఏర్పాటు చేసి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుభాషిణి, డాక్టర్ శాంతి, సిహెచ్ఓ వెంటరత్నం, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షఫీ వున్నిసా, సూపర్‌వైజర్ అరుణదేవి, అంకయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, సిహెచ్ఓలు పాల్గొన్నారు.

1930 టోల్ ఫ్రీ నెంబర్‌పై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

ఆర్థిక సైబర్ నేరాలకు తక్షణ అడ్డుకట్టు వేసేందుకు ప్రతి ఒక్కరూ 1930 టోల్ ఫ్రీ నెంబర్‌పై అవగాహన పెంపొందించుకోవాలని చిన్నగురులూరు ఎపిజిబి బ్రాంచ్ మేనేజర్ శైలజ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జడ్పీ హైస్కూల్లో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ నేడు అనేక విధాలా ఆర్థిక సైబర్ నేరాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ నియంత్రణ చేసేందుకు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలన్నారు. ఆర్థిక సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. విద్యార్థులు బ్యాంక్ అందిస్తున్న సేవలను వినియోగించుకుని ఉన్నతమైన చదువులతో జీవితంలో స్థిరపడాలని ఆమె ఆకాం క్షించారు. ప్రధానోపాధ్యాయురాలు రజని మాట్లా డుతూ గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఒటిపిలు, ఆధార్ నెంబర్లు చెప్పరాదన్నారు. గుర్తుతెలియని యాప్‌లను డౌన్లోడ్ చేయరాదని హెచ్చరించారు. హెర్డ్స్ సంస్థ అధ్యక్షులు పి.కృష్ణయ్య యాదవ్ మాట్లా డుతూ తమ సంస్థ సైబర్ ఆర్థిక నేరాల పట్ల జాగ్రత్త వహించాలని, రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ సచివాలయం మహిళా పోలీస్ అధికారి విజయ, పాఠశాల ఉపాధ్యాయులు, ఎపిజిబి ఫీల్డ్ ఆఫీసర్ మోహన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మేధా డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ఆర్మీకి ఎంపిక

ప్రజాశక్తి - మైదుకూరు రూరల్

మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు భారత సైన్యంలో ఉద్యోగాలు సాధించి అకాడమీకి, వారి కుటుంబాలకు పేరు తీసు కొచ్చారు. ఇంటర్మీడియట్ చదువుతూనే ఆర్మీ శిక్షణ పొందిన బోగా అశోక్ మద్రాస్ రెజిమెంట్‌కి, సోమా గౌతమ్‌రెడ్డి టెరిటోరియల్ ఆర్మీకి ఎంపికయ్యారు. వీరి అద్భుతమైన విజ యం పట్ల అకాడమీ నిర్వాహకులు చెన్నంశెట్టి నరసింహులు హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఆర్మీ శిక్షణను సమన్వయం చేసుకుంటూ ఈ విద్యార్థులు సాధించిన విజయం ఎంతో మందికి స్ఫూర్తినిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ట్రైనర్ అనిల్, ప్రిన్సిపల్ రాజారెడ్డి, అకాడమీ అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్న యువకులకు మేధా డిఫెన్స్ అకాడమీ సరైన మార్గదర్శకత్వం అందిస్తుందని వారు పేర్కొన్నారు.

మహిళకు సిఐ విజయలక్ష్మి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలోని మద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవికి సిఐ విజయలక్ష్మి రూ.4000 నగదు, రూ.వెయ్యి విలువగల నిత్యావసర సరు కులు సాయం చేశారు. వీటిని శనివారం ఆమె తండ్రి లెక్కల సిద్దారెడ్డి ద్వారా అందజేశారు. లక్ష్మీదేవి కాలికి దెబ్బతగిలి అది పెద్దదై కాలు కింది భాగాన్ని తొలగించారు. ఆమె అనాథ కావడంతో.. గ్రామస్తులు ఫోన్ ద్వారా సిఐకి వివరించారు. ఇందుకు ఆమె స్పందించి సాయం చేశారు. విజయలక్ష్మికి మండలంలోని దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులు కూడా అందించాలని కోరారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

8న భారీ ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8న జరిగే భారీ రైతు, వ్యవసాయ కార్మికుల ప్రదర్శన, బహిరంగ సభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి.శివకుమార్ పిలుపునిచ్చారు. మైదుకూరులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు షరీఫ్, గురయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ కడప కొత్త బస్టాండ్ దగ్గరలోని అంబేద్కర్ విగ్రహం నుండి పాత బస్టాండ్‌లోని పూలే విగ్రహం వరకు రైతులు, వ్యవసాయ కూలీలతో భారీ ప్రదర్శన నిర్వహించి, అనంతం అక్కడ బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, మేరీ, బీబీ, సునీత పాల్గొన్నారు.

గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రమాదకర గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ మనోరమ సిబ్బందికి సూచించారు. ముద్దనూరు పిహెచ్‌సిని శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భిణుల వివరాలు నమోదు, పిహెచ్‌సిలో ప్రసవాలు, వ్యాధి నిరోధక టీకాలు, పిఎంజెఎంవై కార్యక్రమాలు వంద శాతం ఉండేలా చూసుకోవాలని వైద్య సిబ్బందిని సూచించారు. మలేరియా, డెంగీ, చికెన్‌గన్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు గ్రామాల్లో పర్యటించి జ్వరాలు, పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి కరిష్మా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, శంకర్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి రిమాండ్

వేముల : వేముల బిసి కాలానికి చెందిన నిందితుడు కుంచెపు వెంకటరమణను పోక్సో చట్టం కేసులో శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఆర్‌కె వ్యాలీ సిఐ ఉలసయ్య, వేముల ఎస్ఐ పి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. వెంకటరమణ 2021లో వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతూ.. మధ్యలో ఆపేసి బేల్దారి పనికి వెళుతూ ఉండేవాడు. నాలుగు నెలల క్రితం నుండి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికపై ప్రేమ పేరుతో వెంటపడుతూ.. గత నెల ఆగస్టు 30న బలవంతంగా తన మోటర్ సైకిల్‌పై ఎక్కించుకొని వెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. బాధిత బాలిక ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కేసు నమోదు చేశామన్నారు. ఈనెల 5న పోలీస్ సిబ్బంది నిందితుడు వెంకటరమణను అరెస్టు చేసి శనివారం కోర్టుకు హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
Creditor I.P.No. 2/2025

చోళమండలం ఇన్వెస్ట్మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెని లిమిటెడ్, రెప్రజెంటెడ్ బై జి.పి.ఎ. హోల్డర్ వై. సునీల్ కుమార్. ...పిటిషనరు/క్రెడిటార్

Vs

ఉండేల మధు సూదన్ రెడ్డి, తండ్రి ఉండేల నాగిరెడ్డి, హిందూ, వయస్సు 41 సం॥లు, ప్రొప్రైటర్ ఆఫ్ మధుసూదన్ ట్రేడర్స్, 6/173, సోములవారిపల్లి, ప్రొద్దుటూరు, వై.యస్.ఆర్ కడప జిల్లా, సాకిన్ డి.నెం.26/913, నాగేంద్ర నగర్ వీధి, ప్రొద్దుటూరు, వై.యస్.ఆర్ కడప జిల్లా. ...రెస్పాండెంట్ నెం.1

1వ రెస్పాండెంటుకు నోటీసు

పై నెంబరు పిటిషనులోని పిటిషనరు 1వ రెస్పాండెంట్‌ను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ మరియు 1వ రెస్పాండెంటు 18-09-2024వ తేదిన 2వ రెస్పాండెంటు పేరుతో వ్రాయించిన రిజిష్టరు విక్రయ దస్తావేజును రద్దు పరచమని కోరుచూ పై కోర్టు యందు పై నెంబరు క్రెడిటార్ ఐ.పిని దాఖలు చేసియున్నాడు. అట్టి పిటిషనులో 1వ రెస్పాండెంట్ అయిన నీ హాజరు కొరకు 17.10.2025వ తేదిన వాయిదా ఉంటున్నది. పై పిటిషనులో నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల 17.10.2025వతేదిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు యందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మాణించబడును.

వాయిదా తేది. 17.10.2025

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
జి. వెంకట సుబ్బయ్య,
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

శ్రీ జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No.203/2025
as O.S.NO.68/2017

కుండా వెంకటేశ్వర్లు, S/o. K. నడిపి వెంకటపతి @ వెంకటపతి, వయసు 36 సం, వ్యవసాయం, R/O. D/o.5/142, అలుగూరి-st, వేపరాల-vi, మైలవరం-M, కడప-Dt. ...పిటిషనర్/వాది

Vs

R11) అలిశెట్టి యశోదమ్మ, W/o. late అలిశెట్టి నారాయణ స్వామి, వయసు 35 సం,
R12) అలిశెట్టి ధనుష్, S/o. late అలిశెట్టి నారాయణ స్వామి, వయసు 4 సం, మైనర్, గార్డియన్ తల్లి, 11వ ప్రతివాది.
11 & 12 ప్రతివాదులు, R/O. D/O.10/44, కొత్త కొట్టాలు-st, వేపరాల -vi, మైలవరం-M, కడప-Dt. ...11వ రెస్పాండెంట్

11వ రెస్పాండెంట్‌కి నోటీసు

పై నెంబర్ దావాలోని 12వ ప్రతివాది మైనర్ అయినందున 11వ ప్రతివాది అయిన నిన్ను 12వ ప్రతివాది మైనర్ కు గార్డియన్ గా అపాయింట్ చేయమని కోరుచూ పై నెంబరు పిటీషన్‌ను పిటిషనర్ నీ పైన దాఖలు చేసిఉన్నాడు. పై నెంబరు పిటిషన్‌లో నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల నీవు పైన తెలిపిన కోర్టు వారి యెదుట 18.09. 2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని వకీలు గాని ద్వారా హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలయును లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

//By Order of the Court//
T. PEERAIAH, B.A.L., B.L.,
Advocate for petitioner,
PRODDATUR.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) :: ALLAGADDA
Original Suit No. 546 of 2023

Dudekula Bala Hussenamma. ...Plaintiff
-Versus-
Gajaguduru Dasthagiramma & another ...Defendants

SUMMONS TO DEFENDANT NO.2

To,
DefendantNo.2
Gajaguduru Chinna Hussenaiah, S/o Nadipenna, aged about 40 years, Dudekula, agriculturist, R/o Suddapalle-village, Pedda Mudium-Mandal, Kadpa-Dist.

Whereas, the Plaintiff above named has instituted a suit against you for permanent injunction in respect of the plaint schedule property, and this Court has ordered that summons be served upon you by way of substituted service under Order V Rule 20 CPC;

You are hereby summoned to appear before this Court in person, or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit, on the 12th day of September, 2025 at 10:30 A.M., to answer the claim in the said suit.

Take notice that in default of your appearance on the said date, the suit will be heard and decided in your absence.

This summons is issued by way of substituted service through publication/affixture, as per order of the Court.

By Order of the Court
C.V. Ramana Rao,
Advocate
Cell.No.9985547550
(On behalf of the Plaintiff)

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE KADAPA
I.P. No. 39 of 2025

Between:
Akumalla Sreenivasulu son of Akumalla Hazarath residing at D.No. 36-23-1, Chinna Chowk, near Hanuman Temple, Chinna Chowk, Kadapa City, Kadapa District. ...Petitioner

And

1. Peddugardaiahgari Ganeswar Reddy son of P. Mal Reddy, residing at Nakkalavandla palli village, Nooliveedu Post, Galiveedu Mandal, Annamayya District
2. Kalakata Nagaveni wife of Kalakata Vijaya Bhakar, residing at D.No. 41/321-5 Up stair, Sankarapuram, H/o Chinna Chowk, Kadapa City, Kadapa District.
3. Cheenepalli Chinna Reddy Basha Son of C. Gaffoor Sab, residing at D.No.38/2838, Ramakrishna Nagar, H/oChinna Chowk, Kadapa City, Kadapa District.
4. Shaik Ghouse Basha son of Shaik Hayuth Basha, residing at D.No. 8/293-1, Up stairs, Almaspeta, Kadapa City, Kadapa District.

...Respondents

GENERAL PUBLIC NOTICE

The above named petitioner filed the above I.P. praying the Hon'ble Court to adjudicate the petitioner as an insolvent and to discharge him from "A" schedule liabilities and also for other relief. If anyone having objections, appear on 09-09-2025 at 10.30 A.M. before the above named Hon'ble Court either in person or through your authorized counsel, failing which the matter will be decided as exparte.

//By Order of the Hon'ble Court//
N.V. SIVA REDDY,
Advocate, KADAPA.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No: 671/2023

షేక్ మహమ్మద్ ఫయాజ్ .. వాది
వర్సస్
కిన్నెరా బాబు రావు .. ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
(ప్రతివాది) కిన్నెరా బాబురావు
తండ్రి కిన్నెరా గురయ్య,
వయసు సుమారు 30 సంవత్సరాలు,
హిందూ, ఆర్మీ, నివాసి ఇ.నం. 1-105,రెడ్డిపల్లె,
రామాపురం, కలసపాడు మండలం, కడప జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీపైగిద్దలూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 8వతేదీ సెప్టెంబర్ నెల2025 సం:లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీపరోక్షము నందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ:06-09-2025 ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

రాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No.43/2023
I.A.No.160/2018
O.S. No. 195/2015

1. కొమెర పెద్ద యేసన్న @ పెద్ద చెన్నయ్య. S/o. లేట్ శిఖామణి @ చెన్నప్ప, వయసు 45 సం.
2. కొమెర చిన్న యేసన్న @ చిన్న చెన్నయ్య, S/o. లేట్ శిఖామణి @ చెన్నప్ప, వయసు 43 సం.
3. కొమెర ప్రసంగి @ ప్రసాద్, S/o. లేట్ శిఖామణి @ చెన్నప్ప, వయసు 40 సం.
4. కొమెర షడ్రక్ @ సుదర్శన్ బాబు, S/o. లేట్ శిఖామణి @ చెన్నప్ప. వయసు 38 సం.

1 to 4 R/O, D/O.7/2533, స్వరాజ్య నగర్, ప్రొద్దుటూరు టౌన్, కడప- Dt.

5. మాలీ మరియమ్మ, W/o. లేట్ ప్రకాశం, వయసు 50 సం.,
6. మాలీ సునీల్, S/o. లేట్ ప్రకాశం, వయసు 30 సం.,
7. మాలి శీను, S/o. లేట్ ప్రకాశం, వయసు 22 సం.,

5to 7 R/O. D/O.7/2533, స్వరాజ్య నగర్, ప్రొద్దుటూరు టౌన్, కడప-Dt.

...పిటిషనర్స్/ వాదులు

Vs

D3-C.సభాపతి -died his L.Rs. R6 to R10
R6) C. సువార్తమ్మ, W/o. లేట్ సభాపతి, వయసు 56 సం. R/o. పెన్నానగర్, ప్రొద్దుటూరు టౌన్, కడప-Dt.
10) P. వాణి, D/o. లేట్ సభాపతి, W/o. ప్రసన్న కుమార్, వయసు 28 సం. కల్లూరు-vi, ప్రొద్దుటూరు-M, కడప-Dt.

...రెస్పాండెంట్స్

6 & 10వ రెస్పాండెంట్స్ కు నోటీసు

పిటిషనర్స్/వాదులు దావా షెడ్యూల్ లో తెలిపిన ఆస్తిని భాగపరిష్కారం కోరి పై నెంబరు దావాను ప్రతివాదుల పైన కోర్టులో దాఖలు చేసిఉన్నారు. దావా పెండింగ్ లో ఉండగానే పై నెంబరు దావాలోని 3వ ప్రతివాది గతించినాడు. 6 & 10 రెస్పాండెంట్స్ అయిన మీరు 3వ ప్రతివాదికి వారసులు కనుక మిమ్ములను దావాలో 6&10వ ప్రతివాదులుగా చేర్చవలెనని కోరుచూ L.Rs adding పిటిషన్, I.A.No.160/2018 దాఖలు చేసిఉన్నారు. L.Rs adding పిటిషన్ దాఖలు చేయుటలో కలిగిన 10 రోజుల ఆలస్యం ను మన్నించమని కోరుచూ పైనెంబరు పిటిషన్, I.A. No.43/2023 దాఖలు చేసిఉన్నారు. ఈ విషయమై 6 & 10వ రెస్పాండెంట్స్ అయిన మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు పైన తెలిపిన కోర్టు వారి యెదుట 22.09.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలయును లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

//By Order of the Court//
T. PEERAIAH, B.A.L., B.L.,
Advocate for petitioners,
PRODDATUR.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION): KADAPA
I.P.No : 23 OF 2025

Between:
Shaik Javed Basha, S/o Mahaboob Basha, Muslim, aged about 28 years, residing at D.No.2-3-379, Jayamma Colony, Pulivendula Post & Mandal, YSR Kadapa District. Cell No. 7901262022. Aadhar No.7789 8039 4164. ...Petitioner

Vs

1. Kappala Nagaiah, S/o Kappala Pedda Kondaiah, Hindu, aged about 45 years, residing at D.No.1-122, R.Thummalapalli village and post, Pulivendula Mandal, YSR Kadapa District. Cell No.9849901710.
2. Shaik Babafakruddin, S/o Shaik Mahaboob Basha, Muslim, aged about 42 years, residing at D.No.2-6-289, Srinivasa Hall Backside, Pulivendula, YSR Kadapa district. Cell No. 90562 88143.
3. Shaik Rafi, S/o Shaik Hussain Peera, Muslim, aged about 40 years, residing at D.No.2-3-287, Muddanuru road, Jayamma colony, Pulivendula, YSR Kadapa District. Cell No. 99667 70506.
4. Shaik Shainaaz, W/o Mahaboob Basha, Muslim, aged about 41 years, residing at D.No.2-57, Muddanuru road, Thonduru, Pulivelinda, YSR Kadapa District. Cell No. 81217 38278.
5. Gajjala Narayana Reddy, S/o Gajjala Chendrappa, Hindu, aged about 38 years, residing at D.No.4-3-480-4, daraga Veedhi, Parnapalli road, Pulivendula, YSR Kadapa District. Cell No. 96781 34240.
6. Battana Kantamma, W/o B.Ramana, Hindu, aged about 40 years, residing at D.No.2-5-125, Government Hospital back side, Pulivendula, YSR Kadapa District. Cell no. 93916 89703.
7. Pallem Ramakka, W/o P. Raja, Hindu, aged about 35 years, residing at D.No.2-3-128, Muddanuru road, Jayamma colony, Pulivendula, YSR Kadapa District. Cell No.62813 49273.
8. Chala Venkataramana, S/o Venkataswami, Hindu, aged about 30 years, residing at D.No.2-1-25, Bakkrapuram, Pulivendula, YSR Kadapa District. Cell No. 81878 48295.
9. Thota Balaji @ Chanti, S/o T. Venkata Ramohan, Hindu, aged about 36 years, residing at D.No.4-7-323-6-1, Brahmanapalli Road, Yerragudipalli, Pulivendula, YSR Kadapa District. Cell No.82474 30908.
10. Shaik Mabjan, W/o Shravan, Muslim, aged about 38 years, residing at D.No.4-5-369, Maruthi Theater Road, Pulivendula, YSR Kadapa District. Cell No.91604 71809.
11. Sirisahapala Shankar, S/o S.Jayaramulu, Hindu, aged about 40 years, residing at D.No.2-3-603, Muddanuru Road, Chinna Konda Reddy colony, Pulivendula, YSR Kadapa District. Cell No.89780 01771.
12. Shaik Feroz, S/o Baba Fakrudduin, Muslim, aged about 45 years, residing at D.No.2-3-381, Muddanuru Road, Jayamma Colony, Pulivendula, YSR Kadapa District. Cell No.90148 97682.
13. Shaik Rafi, S/o S. Fakirappa, Muslim, aged about 40 years, residing at D.No.2-3-328, Muddanur Road, Jayamma colony, Pulivendula, YSR Kadapa District.Cell No.95502 12721.
14. Shaik Basha, S/o S. Dastagiri, Muslim, aged about 35 years, residing at D.No.2-3-283, Muddanur Road, Jayamma colony, Pulivendula, YSR Kadapa District. Cell No.83098 74275.
15. Bommaka Peddi Reddy, S/o B. Chandrasekhar Reddy, Hindu, aged about 37 years, residing at D.No.2-3-416, Muddanuru Road, Chinna Konda Reddy colony, Pulivendula, YSR Kadapa District. Cell No. 93477 72078.
16. Kaligiri Mallesh, S/o Kaligiri Marenna, Hindu, aged about 30 years, residing at D.No.4-3-12/1, Maruthi Theater Road, Pulivendula, YSR Kadapa District. Cell No. 90525 20097.
17. Siva Prasad, S/o Gurumurthy, Hindu aged about 40 years, residing at D.No.2-6-187, Kachari Street, Pulivendula Post and Mandal, YSR Kadapa District.

...Respondents

NOTICE

ప్రతివాదులు అయిన పై మా పిటిషనర్ అయిన షేక్ జావిద్ హుస్సేన్ పై రాజశ్రీ కోర్టులో తనను ఇన్సాల్వెంట్‌గా చేయమని కోరుతూ ఐ.పి.నెం.23/2025 కేసు దాఖలు చేసియున్నాడు. సదరు కేసు 08.09.2025వ తేది ప్రతివాదుల హాజరు కోరుతూ వాయిదా కలదు. కనుక ప్రతివాదులు ఎవరైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో 08.09.2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గాని వకీలు ద్వారా గానీ హాజరు అయి తమ ఆక్షేపణలు లిఖితపూర్వకంగా తెలియజేయగలరు. లేనంతట కేసు మీ పరోక్షంగా తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
KAGITHI RAMESH
SHAIK MAHABOOB BASHA
Advocates for the petitioner

డాక్యుమెంట్ పోయినది

బోయపల్లె చిన్న వెంకట సుబ్బారెడ్డి గారి కుమారుడు బోయపల్లె వెంకట రవి కుమార్ రెడ్డి ఎర్రగుంట్ల పట్టణంలో పిఎన్ఆర్ వీధిలో డోర్ నెంబరు 5/34-A గల ఇంటిలో నివాసం ఉంటున్నాడు. పనిమీద ప్రొద్దుటూరుకు వెళ్లడం జరిగింది. తిరుగు ప్రయాణంలో AP04 Z 0163 నెంబరు గల ఆర్టీసీ బస్సులో 3-9-2025 న 9:15 సమయంలో ప్రొద్దుటూరు నుంచి ఎర్రగుంట్లకు వస్తుండగా డాక్యుమెంట్ నెంబరు 385/2013 సర్వే నంబరు 545, ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల తనకు ఇవ్వాలని కోరుతున్నాను. **సంప్రదించవలసిన సెల్ నెంబరు 9502837955.**